ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం । 2 । జూలై । 2025 । పేజీలు: 6



6

## శిథిలావస్థ పాఠశాలల భవనాలను కూల్చివేయాలి



### గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో..

# సత్సంబంధాలను మెరుగు పరచుకోవాలి

- పూర్తి ప్రశాంతమైన జిల్లాను ఆదిలాబాద్ ప్రజలకు అందజేసే లా పోలీసు విధులు నిర్వహిం చాలి
- ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలా పాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి
- ప్రతి గ్రామానికి ఒక విపిఓ ని కే టాయించి వారి ఫోన్ నెంబర్ గోడలపై రాయించాలి
- పోలీసు మీకోసం కార్యక్రమా లు నిర్వహించాలి
- రోడ్డు ప్రమాదాలను అరికట్టడా నికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలి
- రానున్న పంచాయతీ ఎన్నికలకు గ్రామస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి
- జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభం
- నెలరోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్ అమలు
- పెండింగ్ లో ఉన్న కేసుల ప్రస్తు త స్థితిగతులు, వాటి కారణా లపై సమీక్ష
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

2



## ప్రభుత్వ పాఠశాలల్లో

### పెండింగ్ పనులు పూర్తి చే యాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

ఆదిలాబాద్ బ్యూరో జులై 1, (ప్రజా జ్యోతి): మంగళవారం క్యాంప్ కార్యాల యం లో సంబంధిత విద్యా, వైద్యం, సివిల్ సప్లై ఇంజనీర్, ఈ ఈ పిఆర్, తదితర అధికారుల తో ఆయా శాఖల పెండింగ్ ని ర్మాణాల పనుల పై జిల్లా కలె క్టర్ రాజర్షి షా సమావేశం నిర్వ హించి పురోగతి పై ఆరా తీశా రు. ఈ సందర్భంగా ఆయా శా ఖలలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణాల పురో గతి పై శాఖల వారిగా అధికా రులను అడిగి తెలుసుకున్నా రు.బడిబాట కు సంబంధించిన ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ 65 000 కాగా ఇప్పటికి వరకు 58 000 లకు చేరుకున్నామని, ఇంకా 4000 పెండింగ్ ఉంద న్నారు.జూనియర్ కాలేజీ లకు సంబంధించిన 4206 ప్రభు త్వం ఇచ్చిన టార్గెట్ అందులో 2,582 వరకు పూర్తి చేయడం జరిగిందని,అమ్మ ఆదర్శ పాఠ శాల నిధులతో ఎడ్యుకేషన్ డి పార్ట్మెంట్ స్కూల్ వర్క్స్ డ్రింకిం గ్ వాటర్, టాయిలెట్స్ కాంపౌండ్ వాల్స్,ఇతర పెండింగ్ రిపేర్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సంద ర్భంగా బేల, ఇంద్రవెల్లి, నార్నూ ర్, తలమడుగు మండలాల్లో భవిత కేంద్రాల మౌళిక వసతు ల నిర్మాణ పనులతీరు, గ్రౌండి గ్,

..మిగతా 2లో

# ఆక్రమణపై చర్యలుండేనా..



- చెరువు శిఖంలో మంత్రి అనుచరుడు పత్తిమిల్లు నిర్మాణం
- ఏడాది క్రితమే సర్వే చేపట్టినా చర్యలు శూన్యం
- అధికారుల తీరుపై స్థానికుల విమర్శలు

ప్రజాజ్యోతి జులై 01(చెన్నూరు): చెన్నూరు పరిసర ప్రాంతాల్లోని చెరువులనే లక్ష్యంగా చేసుకొని పట్టణానికి చెందిన మంత్రి ముఖ్య అనుచరుడు శనిగకుంట మత్తడి పేల్చివేయడంలో పాటు శివలింగపూర్ గ్రామ సమీపాన గల ఓ చెరువు ఆనకట్ట తొలగించి ఏకంగా చెరువులోనే పత్తిమిల్లు నిర్మాణం చేపట్టినా సంబంధిత అధికారయంత్రాంగం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహారిస్తుండడం స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని ఆదివార్ పేట శివారు సర్వే నెం 25లో గల అనుముల కుంట చెరువు ఆనకట్ట తొలగించడమే కాకుండా దాదాపు 3ఎకరాల చెరువు శిఖంలో చెన్నూరు పట్టణానికి చెందిన మంత్రి ముఖ్య అనుచరుడే ఫామాయిల్ మొక్కలతో పాటు పత్తిమిల్లు నిర్మించిన్నట్లు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు నిర్వహించిన ఉమ్మడి సర్వేలో గుర్తించి, ఉన్నతాధికారులకు తదుపరి చర్యలకు నివేదికలు పంపించారు. సర్వే నిర్వహించి 9నెలలు కావస్తున్నా అనుముల కుంట

..మిగతా 2లో

# ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ పనులు పూర్తి చే యాలి

(మొదటి పేజీ తరువాయి)



చేపడుతున్న పనులను ఏ ఈ, డి ఈలకు దిశా నిర్దేశం చేశారు.ప్రభుత్వం మౌళిక వస తుల కల్పన కై నిధులు కేటా యించిందని, పాఠశాలల్లో, కేజీ బీవిలలో పెండింగ్ నిర్మాణ పనులను నిర్ణీత గడువులో పూర్తిచేయాలని, భవిష్యత్తులో మళ్ళీ మరమ్మత్తులు రాకుండా నాణ్యత ప్రమాణాలు పాటిం చాలని అన్నారు. ఎఫ్ ఎల్ ఎన్, ఏఎల్ 17 స్కూల్లో ఏర్పా టు చేయడం జరిగిందని, ప్రతీ స్కూల్ లో జరుగుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఈ ఈ పి ఆర్ ద్వారా జన్మాన్ లో మం జూరైన 6 రోడ్ల నిర్మాణం పను లు, ఆయా మండలాల్లో నిర్మి స్తున్న సబ్ సెంటర్, పొలంబా టలో చేపడుతున్న నిర్మాణ ప నులను వేగవంతంగా పూర్తి చే యాలని ఆదేశించారు .అనం తరం వైద్య శాఖకు సంబంధిం చి 15 ఫైనాన్స్ కమిషన్ నిధు లపై చర్చించారు . ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ శ్యా మలాదేవి, జడ్పీ సీఈవో జితేం దర్ రెడ్డి, డి ఎం ఎచ్ ఓ, రాథో డ్ నరెందర్, డి ఈ ఓ ఏనుగు శ్రీనివాసరెడ్డి, ఇంజనీరింగ్ అధి కారులు, తదితరులు పాల్గొ న్నారు.

# మంత్రిని కలిసిన సామ రూపేష్ రెడ్డి

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి



**ఆదిలాబాద్ బ్యూరో జులై 1, (ప్రజాజ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇ న్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణా రా వును ఆదిలాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళ వారం హైదరాబాద్ లోని రవీం ద్రభారతిలో ఇంచార్జ్ మంత్రిని యువజన కాంగ్రెస్ ఆ దిలాబా ద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సా మ రూపేష్ రెడ్డి కలిశారు. రా నున్న స్థానిక సంస్థల ఎన్నిక లలో పార్టీ కోసం కష్టకాలంలో ను వెన్నంటే ఉండి జెండా మో సి కష్టపడి పనిచేసిన వారికి టిక్కెట్లు ఇవ్వాలని కోరారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం కష్ట పడి పనిచేస్తూ ప్రజలకు తా ము అధికారంలో లేకపోయినా తమకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారి సమ స్యల పరిష్కారం కోసం ఎంత గానో కృషి చేస్తున్నామని,తెలి పారు. అటువంటి వారికి రిజ ర్వేషన్ ల ఆధారంగా అవకా శంకల్పించి వారి గెలుపుకు స హకరించాలని కోరారు. జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసిన వారి లో మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు విపిన్ టాక్రే, చవాన్ స్వప్నల్ తదితరులు ఉన్నారు.

# బిజెపి జాతీయ మండలి సభ్యుడిగా పాయల శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో జులై 1, (ప్రజా జ్యోతి):** బీజేపీ జాతీయ మండలి స భ్యులుగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. మంగళ వారం ఆయన నియామకం పై ప్రకటన వేలువడడంతో పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ జాతీయ మండలి సభ్య లుగా ఎంపిక కావడం పట్ల ఎ మ్మెల్యే హర్షం వ్యక్తం చేస్తూ త నపై బాధ్యత మరింతపెరిగింద ని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి గుర్తింపునిచ్చిన పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తె లిపారు. ఎమ్మెల్యే జాతీయ మండలి సభ్యులుగా నియామ కం కావడంతో స్థానికంగా పార్టీ శ్రేణులు ఆయనకు అభినందన లు తెలిపారు.

## గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో..

# సత్సంబంధాలను మెరుగు పరచుకోవాలి





- పూర్తి ప్రశాంతమైన జిల్లాను ఆ దిలాబాద్ ప్రజలకు అందజే సే లా పోలీసు విధులు నిర్వహిం చాలి
- ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలా పాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి
- ప్రతి గ్రామానికి ఒక విపిఓ ని కే టాయించి వారి ఫోన్ నెంబర్ గోడలపై రాయించాలి
- పోలీసు మీకోసం కార్యక్రమా లు నిర్వహించాలి
- రోడ్డు ప్రమాదాలను అరికట్టడా నికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలి
- రానున్న పంచాయతీ ఎన్నికలకు గ్రామస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి
- జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభం
- నెలరోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్ అమలు
- డయల్ 100 ను ప్రజలు విరివి గా వినియోగించుకునేలా అవ గాహన కల్పించాలి
- పోలీస్ స్టేషన్‌లో విధులు ని ర్వ హించే ప్రతి ఒక్కరు యూని ఫామ్ ధరించాలి
- పెండింగ్ లో ఉన్న కేసుల ప్రస్తు త స్థితిగతులు, వాటి కారణా లపై సమీక్ష
- నెలవారి నేర సమీక్ష సమావేశం: ఎస్పీ అఖిల్ మహాజన్


**ఆదిలాబాద్ బ్యూరో జులై 1, (ప్రజా జ్యోతి):** పోలీసులు గ్రామాలను సందర్శి స్తూ ప్రజలతో సత్సంబంధాల ను మెరుగు పరుచుకోవాలని, పూర్తి ప్రశాంతమైన జిల్లాను అదిలాబాద్ ప్రజలకు అంద జేసేలా పోలీసులు విధులు నిర్వహించాలని, ఎట్టి పరిస్థి తుల్లోనూ జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్య లు చేపట్టాలని జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఆదేశించారు. ప్రతి గ్రామానికి ఒక వీపిఓ ని కేటాయించి వారి ఫోన్ నెంబర్ గోడలపై రాయించాలని, పోలీ సులు మీకోసం కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. రోడ్డు ప్రమాదాలను అరి కట్టడానికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వ హించాలని, రానున్న పంచా యతీ ఎన్నికలకు గ్రామస్థాయి లో సమాచారం వ్యవస్థను ప టిష్టం చేసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభమైన దృ ష్ట్యా నెల రోజులపాటు 30 పో లీస్ యాక్ట్ అమలు ఉంటుంద ని, ప్రజలు డయల్ 100 ను వి రివిగా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని ఆ యన చెప్పారు. మంగళ వారం ఉదయం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం లో జిల్లాలోని అన్ని పోలీసు కా ర్యాలయాలు, అధికారులు, సి బ్బంది సమక్షంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ నే తృత్వంలో నెలవారి నేర సమీ క్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది గ్రా మా లను సందర్శిస్తూ పోలీసులు మీకోసం కార్యక్రమాల నిర్వహి స్తూ గ్రామీణ స్థాయి ప్రజలతో మరింత సత్సంబంధాలను మె రుగుపరుచుకోవాలని సూచిం చారు. రానున్న పంచాయతీ ఎలక్షన్లకు పకడ్బందీగా ఏర్పా ట్లు నిర్వహించి ఎలాంటి అ వాంఛనీయ సంఘటనలు చో టు చేసుకోకుండా ఉండటానికి గ్రామస్థాయిలో సమాచార వ్య వస్థను పటిష్టం చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎ లాంటి సంఘటనలు చోటు చే సుకున్న నిమిషాల వ్యవధిలో పోలీసులకు సమాచారం అం దేలా ఉండాలన్నారు. జిల్లా పో లీస్ కార్యాలయానికి వచ్చే ఫి ర్యాదుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వ హిస్తూ బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా చూడాలన్నా రు. జిల్లాలోని ప్రతి ఒక్క గ్రా మానికి విలేజ్ పోలీసు ఆఫీసర్ ను కేటాయించి ఆ గ్రామాలలో పోలీసు అధికారుల పేర్లు గోడ లపై రాయించాలన్నారు. స మా ధానం ముఖ్యమైన సంఘ టనలు చోటు చేసు కున్నప్పు డు స్టేషన్ హౌస్ అధికారి సం ఘటనా స్థలాన్ని పరిశీలించి సరైన దర్యాప్తు కేటాయించాల ని, దీనివల్ల పోలీసులపై ప్రజ లకు నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు. మంగళ వారం నుండి ఆరు నెలల పాటు ఆ పరేషన్ ముస్కాన్ ప్రారంభ మ వుతుందని, జిల్లాలో ఇద్దరు సీ ఐ లు పద్మ, అంజమ్మ ఆధ్వ ర్యంలో రెండు బృందాలు ఆది లాబాద్, ఉట్నూర్లలో బాల కార్మికుల నిర్మూలన పై కార్యక్ర మాలు నిర్వహిస్తుందని, దుర్మా ర్గంగా వ్యవహరిస్తూ బాలల చేత వెట్టిచాకిరి చేపిస్తున్న వా రిపై కఠిన చర్యలు తీసుకుం టుందని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా డయల్ 100 సేవ లపై పోలీసులు మీకోసం కార్య క్రమాలు నిర్వహిస్తూ అవగా హన కల్పించాలని, జిల్లా పోలీ సు వ్యవస్థ ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ తమ సహా య సహకారాలు అందిస్తుం దని హామీ గా తెలియ జేయా లన్నారు.నెలరోజుల పాటు జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అ మలులో ఉంటుందని, అనుమ తులు లేకుండా ఇలాంటి సభ లు ర్యాలీలు నిర్వ హించకూడ దని తెలిపారు. గుంపులు, గుం పులుగా ప్రజలు తిరగడానికి అనుమతులు లేవని, మారణా యుధాలు, కథలు లాంటి వా టికి అనుమతులు లేవని తెలి పారు. ముందస్తు అనుమతు లు లేకుండా ఇలాంటి సభలు సమావేశాలు నిర్వహించకూడ దని తెలిపారు. పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ పద్ధతి ప్రకారం యూ ని ఫామ్ ధరించి విధులు నిర్వ హించాలని సూచించారు. నేరా ల నియంత్రణకై ప్రత్యేకంగా రా త్రి సమయాలలో గా, పెట్రోలిం గ్ నిర్వహిస్తూ ఉండాలన్నారు.

# ఆక్రమణపై చర్యలుండేనా..

(మొదటి పేజీ తరువాయి)...

ఆక్రమణదారులపై నేటికీ చర్యలు చేపట్టకపోవడం స్థానికంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన హైడ్రా ద్వారా చెరువు శిఖాల్లో ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాలను తొలగిస్తుంటే చెన్నూరు పరిసర ప్రాంతాల్లోని చెరువులు అన్యక్రాంతం అవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తన నియోజకవర్గంలో అక్రమాలకు తావివ్వబోయేది లేదంటూ బహిరంగ ప్రకటనలు చేస్తున్నప్పటికీ ఆయన ముఖ్య అనుచరుడే శనిగకుంట మత్తడి పేల్చివేతలో కీలకంగా వ్యవహరించడంతో పాటు అనుముల కుంట చెరువు ఆనకట్ట తొలగించి పత్తిమిల్లు నిర్వహిస్తున్నా అధికారులు చర్యలు చేపట్టకుండా మంత్రే అతనికి రక్షణ కల్పిస్తున్నాడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా 9నెలల క్రితం చేసిన సర్వే ఆధారంగా చేసుకొని అనుముల కుంట చెరువులో ఏర్పాటు చేసిన పత్తిమిల్లును తొలగించడంతో పాటు ఆనకట్టు తొలగించిన మంత్రి ముఖ్య అనుచరుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు సమీప రైతులు కోరుతున్నారు.

## మంత్రి మాట నిలబెట్టుకోవాలి



చెరువు ఆనకట్టు తొలగించి పత్తిమిల్లు నిర్మించిన మంత్రి అనుచరుడి చర్యలు సిగ్గుచేటు. అనుముల కుంట ఆక్రమణపై పలు పత్రికల్లో వెలువడిన కథనాల ఆధారంగా అధికారులు సర్వే నిర్వహించి మంత్రి అనుచరుడు దాదాపు 3ఎకరాల చెరువు స్థలాన్ని ఆక్రమించినట్లుగా గుర్తించారు. సర్వే నిర్వహించి 9నెలలు కావస్తున్నా చర్యలు చేపట్టకపోవడంపై మంత్రి హస్తం ఉందనే అనుమానాలు ఉన్నాయి. తన నియోజకవర్గంలో అక్రమాలకు తావులేదని చెప్పిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తన ముఖ్య అనుచరుడు ఆక్రమణపై చర్యలు తీసుకొని ఆయన నిజాయితీని నిరూపించుకోవాలని కోరుతున్నాం. లేని పక్షంలో అక్రమాలపై చర్యలు తీసుకునేవరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు చేపడతాం.

**– దోమకొండ అనిల్, మాజీ కౌన్సిలర్ చెన్నూరు**

# సిగాసి ఫ్యాక్టరీ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలి

## ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట నారాయణ




**ఆదిలాబాద్ బ్యూరో జులై 1, (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా పరిధిలోని పాశం మైలారంలోని సిగాచి కెమి కల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమా దంలో పదుల సంఖ్యలో కార్మికులు మరణించడం, అనేక మంది తీవ్ర క్షత గాత్రులైన సం ఘటనపై సమగ్ర న్యాయచార ణ జరిపించాలని భారత కార్మి క సంఘాల సమైక్య (ఐఎఫ్ టి యు) అదిలాబాద్ జిల్లా క మి టీ నాయకులు డిమాండ్ చే స్తూ నిరసన తెలిపారు. ఈ సం దర్భంగా ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి వెంకట నారాయ ణ మాట్లాడుతూ ప్రమాదం జ రిగిన సమ యంలో ఫ్యాక్టరీ లో 150 మంది కార్మికులు పనిలో ఉన్నారని వారి రక్షణకై యుద్ధ ప్రాతిపదికపై మరింతగా అన్ని రకాల సహాయక చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుందని, ఈ సంఘటనకు యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని, ఈ దుర్ఘటనలో లేబర్ అధి కారుల, ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ల వైఫల్యం మరోసా రి బహిర్గత మైందని ఐఎఫ్టుయు పేర్కొంది. ఈ దుర్ఘటనకు ఫ్యాక్టరీలో తగిన రక్షణ చ ర్యలు చేపట్టకపోవడం, లేబర్ డిపార్ట్మెంట్ పర్యవేక్షణ ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ల ఇన్స్పెక్షన్ లేకపోవ డం వలన జరిగిందని ఐ ఎఫ్ టి యు అభి ప్రాయపడు తుంది. మరణించిన క్షత గాత్రులైన కార్మిక కుటుంబాలను, అన్ని ర కాలుగా ఆదుకోవాలని డిమాం డ్ చేశారు. సంబంధిత ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని తక్షణమే ప్రా సిక్యూట్ చేసి, బిఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 106 లేదా సెక్షన్ 107 కింద క్రిమినల్ కేసులు నమో దు చేయాలని, మరణించిన కా ర్మికులకు ఒక్కొక్కరికి కోటి రూ పాయలు చొప్పున ఎక్స్గ్రేషి యా చెల్లిస్తూ కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని, తీవ్రం గా క్షతగాత్రులైన కార్మికులకు ఒకరికి 25 లక్షలు ఎక్స్గ్రేషి యా ఇవ్వాలని, కార్పొరేట్ స్థా యి లో వైద్యాన్ని ప్రభుత్వ ప ర్యవేక్షణలో యాజమాన్యం, ప్రభుత్వం పూర్తిస్థాయిలో వా రు ( కార్మికులు) సంపూర్ణంగా కోరుకునే వరకు అందించాల ని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ ప్రగతి శీల భవన నిర్మాణ కార్మిక సంఘం (ఇఫ్టు) జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు నర్సింగ్, దేవిదాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అర్క శేషరావు,జిల్లా నాయకులు రాజు, తౌఫీక్, శం షీర్, అజీమ్, మహేందర్, రాకే ష్, అశోక్, ఉల్గ రాజ్ తదితరు లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు గాలికి వదిలే సిన పాలకులు

## సిపిఐ జిల్లా కార్యదర్శి సిర్రా దేవేందర్






**ఇచ్చోడ రూరల్ జులై 1, (ప్రజాజ్యోతి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు గాలికి వదిలేశారని కుల మత రాజకీయాలతో కా లయా పన చేస్తున్నాయని సి పి ఐ జిల్లా కార్యదర్శి సిర్రా దే వెందర్ ఆరోపించారు. మంగళ వారం సిపిఐ ఇచ్చోడ మండల కార్యదర్శి కళ్ళేపెల్లి గంగయ్య అధ్యక్షతన ఇచ్చోడ మండల 4వ మహాసభ జరిగింది. ఈ మహాసభకు ఆదిలాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ ముఖ్యతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను పట్టించుకో కుండా కుల, మత రాజకీయా లు చేస్తున్నాయని మండిపడ్డా రు. దేశం లో, రాష్ట్రంలో నిరు ద్యోగం పెరిగిపోతున్నా మాకేం పట్టాదన్నట్టు విభజించు పాలించు రాజకీయాలు చేస్తూ దే శ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడు పుతున్నాయ న్నారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియో జకవర్గ ప్రజాప్రతినిధుల ను గాని, ఇచ్చోడ మండల మాజీ తాజా ప్రజా ప్రతినిధులు కానీ ఇచ్చోడ మండల ప్రభు త్వ అధికారులు ఇచ్చోడ ప్రజ లను కానీ ప్రజలు ఎదురుకుం టున్న సమస్యలను పట్టించు కోకుండా, పరిష్కరించకుండా తుతు మంత్రంగా వ్యవాహారి స్తున్నారని మండిపడ్డారు. ఇ చ్చోడ మండల కేంద్రం లో తా ర్ రోడ్ మొదలు దాదా పూగా 3 సంవత్సరాలు గడుస్తున్నా ఈ రోజు వరకు పూర్తి చేయక పోవడం ఏంటన్నారు. ఇచ్చోడ మండల ప్రజలు తార్ రోడ్ వల్ల ఎదురు కుంటున్న ఇబ్బం దులు ఈ ప్రజా ప్రతినిధులకు పట్టదా అని ప్రశ్నించారు. వెం టనే ఇచ్చోడ మండల%శీ% అన్ని గ్రామాలలో విధి లైట్లు ఏర్పా టు చేసి అంటూ వ్యాధులు ప్ర భలించకుండా బ్లీచింగ్ పౌడర్, డ్రైనేజిల తో పాటు అన్ని సమ స్యలపై చర్యలు తుసుకొని ఇ చ్చోడ మండల ప్రజలను ఆదు కోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో రానున్న రోజుల్లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టక తప్పధన్నారు.అనంతరం సిపి ఐ పార్టీ ఇచ్చోడ మండల నూ తన కార్యవర్గం ను 13 మంది తో ఎన్నుకున్నారు. మండల కార్యదర్శి గా కళ్ళేపెల్లి గంగ య్య, సహాయ కార్యదర్శి గా దుబ్బాక అశోక్ ల తో పాటు 11 మంది తో కార్యవర్గం ను ఎన్నుకున్నారు.

# 7న గ్రామ,గ్రామాన మాదిగ జాతి ఆత్మగౌరవ దండోరా జెండా

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ



**బజార్ హత్నూర్, జులై 1, (ప్రజాజ్యోతి):** ఈ నెల 7 న గ్రామ, గ్రామాన మాదిగ జాతి ఆత్మగౌరవ దం డోరా జెండా ను ఎగురవేయా లని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్య క్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ పిలుపు నిచ్చారు. మంగళ వా రం బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ఎమ్మార్పీ ఎస్ ఆవిర్భవించి ఈ నెల 7 న 31 సంవత్సరాలు గడుస్తున్నా యని, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప కులు, పద్మశ్రీ మంద కృష్ణ మా దిగ నేతృత్వంలో 1994 జులై 7న మాదిగల హక్కుల కోసం ఉద్భవించిన దండోరా ఉద్య మం, ఎస్సీల వర్గీకరణ సమా జం అందించిన సంఘీభావం మద్దతుతో విజయాన్ని సాధిం చడం జరిగింది తెలిపారు. కు లం కోసం ఏర్పడ్డ సంఘ మైన ప్పటికీ సమాజం పట్ల బాధ్యత తో మానవీయ కోణంతో ప్రభు త్వాలతో విరోచితమైన పోరా టాన్ని కొనసాగించి, ఆరోగ్యశ్రీ , వృద్ధులు వికలాంగులు వితం తువులు, పెన్షన్ల పెంపుతో పా టు, 6 కిలోల బియ్యం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ను య ధావిధిగా కాపాడడం కోసం, మహిళల రక్షణ కోసం, రాష్ట్ర వ్యాప్తంగా 33 ఫాస్ట్ ట్రాక్ కోర్టు లు ఏర్పాటు కై, ఇలా చెప్పు కుంటూ పోతే సమాజం పట్ల అన్ని వర్గాల పక్షాన బాధ్యత తో అనేక మైన మానవీయ కో ణంతో ఉద్యమాలు చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమా నికి దక్కిందని, అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మా ర్పీఎస్ ఉద్యమకారులు, శ్రేణు లు అన్ని మండలాల ఇన్చార్జీ లు గ్రామ గ్రామాన మండలా లో, జిల్లా కేంద్రంతో సహ జూలై 7న ప్రతి మాదిగ వాడల్లో పం డగ వాతావరణాన్ని తలపించే విధంగా ఆవిర్భావ ఏర్పాట్లు ఘనంగా చేసుకోవాల్సిందిగా కోరారు. మనకు అండగా నిలి చిన అన్ని వర్గాల, కులాల పెద్ద లకు, ప్రతినిధులకు సన్మానం చెయ్యాలని సూచించారు. 30 ఏళ్ల పోరాటంలో సమాజానికి అందించిన ఫలితాలను వివ రించాలని తెలియజేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షు లు, గోధుమలే అనిల్ మాదిగ, అధికార ప్రతినిధి, లింగంపల్లి సాయి మాదిగ, ప్రచార కార్యద ర్శి, లింగంపల్లి భూమన్న మాది గ, రాజు మాదిగ, ఎర్రగంగయ్య మాదిగ, దేవునూరీ రాకేష్ మా దిగ తదితరులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చినం నిలబెట్టుకున్నాం



**బోథ్,జూలై 1 (ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల చంటి బోథ్ సామాజిక ఆసుపత్రిలో నెలకొన్న సంక్షోభాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, వారి ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్, జిల్లా ఇన్చార్జి మంత్రులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ సందర్భంగా సామాజిక ఆసుపత్రికి ముగ్గురు పీజీ పూర్తి చేసిన వైద్యులు, ఐదుగురు ఎంబిబిఎస్ వైద్యులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి మాట్లాడుతూ వెనుకబడిన బోథ్ ప్రాంతంలో ఎనిమిది మంది వైద్యులను అత్యవసర పరిస్థితుల్లో కేటాయించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ గారికి, అదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్ గారికి, డి సి హెచ్ ఓ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అత్యవసర పరిస్థితులలో బోథ్ ప్రాంత పేద బడుగు బలహీనవర్గాల, గిరిజన ఆదివాసి ప్రజలకు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రుతికను సన్మానించిన ఉపాధ్యాయులు



**బోథ్, జూలై 1 (ప్రజా జ్యోతి):** లాసెట్ లో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన ఎల్కుచి రుతికు మంగళవారం టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ బోథ్ వారు ఘనంగా సన్మానించారు.ఇటీవల వెలువడిన లాసెట్ ఫలితాలలో ఎల్కుచి రాజశేఖర్,దీప దంపతుల కుమార్తె ఎల్కుచి రుతిక రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాదించడం గర్వకారణం అన్నారు.బోథ్ చరిత్రలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిడం ఇదే మొదటిసారన్నారు.ఎలాంటి శిక్షణ లేకుండా మొదటిసారిగా ప్రథమ ర్యాంకు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచిందన్నారు.రుతికను స్పూర్తిగా తీసుకొని విద్యా ర్థులు ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పెంట సదానందం,కత్తూరి హన్మండ్లు, సాగర్, ఆర్.టి.వి.ప్రసాద్,ఎం. మురళి,ఎల్. గంగాధర్, రావుల గణపతి, రఘుపతి ,సురేష్ వైద్య, రావుల శంకర్, అప్పాలు శ్రీనివాస్ రెడ్డి, రావుల మహెందర్,ఎస్.రవి,శివయ్య బైరి గంగాధర్ పాల్గొన్నారు.

# వ్యవసాయ క్షేత్రానికి విద్యుత్ కంచతో వ్యక్తి మరణానికి కారణమైన యజమానికి శిక్ష

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జులై 1 ,( ప్రజాజ్యోతి ):** నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ క్షేత్రానికి చుట్టూ ఒక వ్యక్తి మరణానికి కారణమైన యజమానికి రెండు సంవత్సరాల శిక్ష నాలుగు వేల రూపాయల జరిమానాను విధిస్తూ నిర్మల్ ప్రిన్సిపల్ డిస్టిక్ అండ్ సెషన్ జడ్జి సోమవారం తీర్పునిచ్చారు నిర్మల్ లైజన్ అధికారి అందించిన సమాచారం సమాచారం ప్రకారం 2020 సంవత్సరంలో భామిని బికి చెందిన త్రయంబకరావు తన పంట పొలాలను జంతువుల నుండి సంరక్షించుకోవడానికి వ్యవసాయ క్షేత్రం జట్టు నిబంధన విరుద్ధంగా విద్యుత్ కాంచన ఏర్పాటు చేశారు అదే గ్రామానికి చెందిన బాలాజీ జాదవ్ విద్యుత్ కంచా అని తెలువక తీగ కాలుకు తగిలి అక్కడికక్కడే మరణించాడు కేసు పూర్వాపరాలను పరిశీలించి శిక్ష విధిస్తూ జడ్జి తీర్పునందించారు.

# 4న జరిగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సభకు పార్టీ శ్రేణులు తరలిరా వాలి

### పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క



**ఆదిలాబాద్ బ్యూరో జులై 1, (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఈనెల 4న జరిగే రాష్ట్ర కాంగ్రె స్ పార్టీ భారీ బహిరంగ సభకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి పార్టీ శ్రేణులు అధికంగా తరలి రావాలని టీపీసీసీ ఉపా ధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్ల మెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణ క్క కోరారు. ఈమేరకు ఉట్నూర్ క్యాంపు కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామ స్థాయి పార్టీ శ్రేణులతో మమేకం కావాలనే ఉద్దేశంతో పార్టీ సభను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సభకు ఏఐ సీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, తెలంగాణ రాష్ట్ర వ్యవహా రాల ఇన్చార్జి మీనాక్షి నటరా జన్ తదితర అధినేతలు హా జరు కానున్నట్లు తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్ని కలు, పార్టీ పటిష్టత, నాయక త్వ బాధ్యతల నిర్వాహణ త దితర అంశాల పై ఏఐసీసీ అ ధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే పార్టీ నేతలకు దిశా నిర్దేశం చే స్తారని పేర్కొన్నారు. పార్టీ కో సం కష్టించి పనిచేసే వారికి భ రోసా కల్పిస్తారని తెలిపారు.

## ఘనంగా డాక్టర్స్ డే దినోత్సవం



**బోథ్,జూలై,1 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని నాగ భూషణం వేదం పాఠశాలల్లో మంగళవారం ఘనంగా డాక్టర్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు వైద్యుల్ని ఘనంగా సన్మానించారు. అలాగే ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ను డాక్టర్లకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ వైద్యులు భగవంతుడు తో సమా నమని సృష్టికి ప్రతి సృష్టిని చేస్తున్న వృత్తి ఏదైనా ఉందంటే వైద్య వృత్తి అని కొనియాడారు. పట్టణంలోని ప్రముఖ వైద్యులైన డాక్టర్ రవీంద్ర ప్రసాద్, నవీన్ రెడ్డి, పీఎంపీ లైన డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ స్వామీలను ఘన సన్మానాలతో సత్కరిం చారు. పలు పాఠశాలల ప్రిన్సిపల్స్, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు, పాల్గొన్నారు.

# బీజేపీ జాతీ య కౌన్సిల్ సభ్యులుగా ఎంపీ జి నగేష్



**ఆదిలాబాద్ బ్యూరో జులై 1, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఎంపీ జి నగేష్ జాతీయా కౌన్సిల్ సభ్యులుగా ఎ న్నిక అయినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్, ఆశిఫాబాద్ కొమరం భీమ్, మం చిర్యాల్ జిల్లాలోని పలు వురు భారతీయ జనతా పార్టీ ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు, కార్యకర్తలు, ఎంపీ జీ నగేష్ కు శుభాకాంక్షలు తెలిపా రు.

## బిసి, ఎస్సీ, ఎస్టీ, జెఎసి సమావేశం

**ఆదిలాబాద్ బ్యూరో జులై 1, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎ స్సీ, ఎస్టీ, మైనార్టీల రాజ్యాస్థా పన కోసం ప్రజా సమస్యల పరి ష్కారం కోసం జరుగుతున్న 1 లక్ష కి.మీ.మా భూమి రథయాత్ర ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఇందులో భాగంగా 2న జిల్లా కేంద్రంలోని టిఎన్ జిఓ భవనంలో సాయం త్రం 4 గంటలకు బిసి,ఎస్సీ, ఎస్టీ –జెఎసి సమావేశం నిర్వ హిస్తు న్నట్లు ధర్మ సమాజ్ పార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ జె ఎ సి జిల్లా అధ్యక్షుడు అగ్గి మల్ల గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని విజ్ఞప్తి చేశా రు. ఈ సమావేశానికి రాష్ట్ర బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు, ప్రొఫెసర్లు హాజనవుతారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇదే ప్రత్యేక ఆహ్వానంగా భావించి హాజరు కావాలన్నారు.

# తాండూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవం




**బెల్లంపల్లి,జూలై 01(ప్రజాజ్యోతి):** దేశం కుల మత బాషా వయసు తో సంబంధం లేకుండా మనం చేతులెత్తి కాపాడమని అడిగే మనిషి ఒకరే అతనే వైద్యుడు (డాక్టర్) అలాంటి వైద్యులకు పాదాభివందనం చేస్తూ అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వి 107 ఏ జిల్లా కార్పొరేట్ వైస్ చైర్మన్ వాసవియన్ గోల్డెన్ స్టార్ కె సి జి ఎఫ్ కే సంతోష్ కుమార్ మంగళవారం రోజున అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా తాండూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని బెల్లంపల్లి పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ సంతోష్ సింగ్ ను క్లబ్ సభ్యులతో కలిసి శాలువా కప్పి దండ వేసి గౌరవప్రదంగా కిరీటం పెట్టీ పండ్ల మొక్కలు పూల మొక్కలు స్వీట్ అందించి ఘనంగా సన్మానించారు సత్కరించారు ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ డాక్టర్స్ డే ప్రతి సంవత్సరం జులై 1న భారతదేశంలో జరుపుకుంటారు ప్రముఖ వైద్యుడు భారత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ బిడిష చంద్ర రాయ్ జన్మదినం మరియు వర్ధంతి సందర్భంగా జరుపబడుతుంది. వైద్యుల సేవలను గుర్తించి వారి త్యాగం నిబద్ధత మరియు సమాజానికి వారు చేసే కృషిని స్మరించుకునే అవకాశం. డాక్టర్లు మానవ జీవనాన్ని కాపాడే దేవతల వంటివారు మరియు ఈ రోజు వారి అమూల్యమైన సేవలను గౌరవించే సమయం అని డాక్టర్లు దేవుని రూపంలో భూమిపై నడిచే దేవదూతలు, వారి సేవ మానవాళికి దీవెన వైద్యం ఒక వృత్తి మాత్రమే కాదు అది హృదయపూర్వకమైన సేవ మరియు త్యాగం డాక్టర్ చేతిలో ఔషధం మాత్రమే కాదు ఆశ మరియు జీవన శక్తి కూడా ఉంటుంది రోగిని కాపాడే డాక్టర్ సమాజాన్ని కాపాడే యోధుడితో సమానం డాక్టర్ల నిస్వార్థ సేవలు లేనిదే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యం కాదు ఆ బ్రహ్మ జన్మ నిస్తే రోగులకు పునర్జన్మ ఇచ్చిన దేవుడు మన డాక్టర్స్ మీ అందరికి మా సెల్యూట్ డాక్టర్లు తమ జీవితాన్ని రోగుల సంక్షేమం కోసం అంకితం చేస్తారు వారి సేవలను గౌరవించడం మన బాధ్యత డాక్టర్స్ డే సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేద్దాం అన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వాసవియన్ సిల్వర్ స్టార్ కె సి జి ఎఫ్ పాత రాజేందర్ తాండూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు వాసవియన్ మైలారం మధుసూదన్ ప్రధాన కార్యదర్శి వాసవియన్ కే సి జి ఎఫ్ కాసనగొట్టు మని కృష్ణ కోశాధికారి వాసవియన్ రాచకొండ మహేష్ మాజీ అధ్యక్షులు వాసవియన్ కాసం భాస్కర్ వాసవియన్ కే సి జి ఎఫ్ వుటూరి నరేష్ వాసవియన్ లేడీ కొంకుముట్టి సాహితి తదితరులు పాల్గొన్నారు

# మైలురాయిగా నిలుస్తున్న మందమర్రి పోలీస్ సేవలు

29)**మందమర్రి , జూలై 01 ( ప్రజాజ్యోతి):**మందమర్రి ప్రజల ఆస్తులకు రక్షణే తమ ప్రథమ కర్తవ్యమని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి అన్నారు. సాంకేతికను ఉపయోగించి అద్భుతమైన ఫలితాలను రామగుండం కమిషనరేట్ పరిధిలో పోలీసులు సాధిస్తున్నారు. సి.ఈ.ఐ.ఆర్ (సెంట్రల్ ఈక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్‌ను ఉపయోగించి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 197 పోగొట్టుకున్న, అపహరణకు గురైన చరవాణిలను స్వాధీనం చేసుకున్నారు. 1.2 లక్షల విలువైన ఏడు చరవాణిలను పట్టణ సి.ఐ శశిధర్ రెడ్డి మంగళవారం పోలీస్ స్టేషన్ కేంద్రంగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆస్తులను కాపాడటంలో, నేరాలను అరికట్టడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. మందమర్రి స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు సి ఇ ఐ ఆర్ పోర్టల్ లో 280 ఫిర్యాదులు నమోదు అయినట్లు తమ బృందం కృషితో 197 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించినట్లు తెలిపారు. మరో 83 ఫోన్లను త్వరలోనే స్వాధీనం చేసుకుంటాము అని అన్నారు. సి ఇ ఐ ఆర్ మీ ఫోన్‌కు పోలీస్ రక్షణ సి ఇ ఐ ఆర్ పోర్టల్ అనేది పోగొట్టుకున్న లేదా అపహరణకు గురైన చరవాణిలను గుర్తించడానికి అత్యంత శక్తివంతమైన సాధనం అని అన్నారు. ఈ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయగానే ఫోన్



ఐ యం ఇ ఐ నంబర్ బ్లాక్ చేయబడుతుందని, దీనివల్ల దేశంలో ఏ నెట్‌వర్క్ లోనూ ఆ ఫోన్ పని చేయదని అన్నారు. ఇది దొంగలకు ఫోన్‌ను ఉపయోగించడం అసాధ్యంగా మార్చి, ఫోన్ల రికవరీని సులభతరం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ రాజశేఖర్, సాంకేతిక బృందం శ్రీనివాస్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గైర్హాజరు కార్మికుల పై ప్రత్యేక దృష్టి: జిఎం దేవేందర్

**మందమర్రి , జూలై 01( ప్రజాజ్యోతి ) :**మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యా లయం వేదికగా మంగళవారం నిర్వహించిన సమావే శంలో జూన్ నెలకు సంబంధించిన ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను, సంక్షేమ కార్యక్రమాల గురించి జనరల్ మేనేజర్ జి.దేవేందర్ వివరించారు. ఈ సందర్భంగా జి.ఎం జి.దేవేందర్ మాట్లాడుతూ గడిచిన జూన్ మాసంలో ఏరియాలో 69% ఉత్పత్తి సాధించినట్లు తెలియజేశారు. కేకే ఉపరితల గనిలో ఓ.బి తీయలేని కారణంగా బొగ్గు ఉత్పత్తిలో ఆలస్యం జరిగిందని అన్నా రు. భూగర్భ గనులలో కావాల్సిన ఎస్.డి.ఎల్ స్పేర్స్, టబ్బుల యొక్క సంఖ్య పెంచడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. హాలర్ బ్రేక్ డౌన్ కాకుండా ప్రత్యేక ప్రణాళికలు చేస్తున్నట్లు, ముఖ్యంగా భూగర్భ గనులలో ఉద్యోగుల కార్మికుల గైర్హాజరు కారణంగా ఉత్పత్తికి విగాతం కలుగుతుందని అలాంటి సమస్యల పరిష్కారా నికి యూనియన్ నాయకులతో కలిసి ముం దుకు వెళు న్నట్టు తెలిపారు. గడిచిన సంవత్సరంతో పోల్చుకుంటే భూగర్భ గనులలో 300% ఉత్పత్తి పెరిగిందని అన్నా రు. ఉద్యోగులు, అధికారులు, యూని యన్ నాయకుల సహాయ సహకారాలతో భూగర్భ గనులలో నూరు శాతం ఉత్పతి సాధించడానికి కృషి చేస్తున్నట్టు పేర్కొ న్నారు. భవిష్యత్తులో కేకే 5 గని నుంచి వచ్చే నీటి




సరఫరా నిలిచిపోయే అవకాశం ఉన్నందువలన చతులాపూర్ కేంద్రంగా మూడు బోర్ వెల్స్ 1000 పి.పి సామర్థ్యం గల పంపులను ప్రారం భించినట్లు తెలియజేశారు. కే.కే ఓ.సిలో (ప్రాసెస్డ్ ఓ.బి) ప్లాంటును కూడా త్వరలో ప్రారంభిస్తున్నట్లు తెలియ జేశారు. పి.ఓ.బి ప్లాంట్ వలన భవిష్యత్తులో కాసిపేట ఒకటి, కాసిపేట రెండు గనులలో సాండ్ స్టోవింగ్ అలాగే డిపిల్లరింగ్‌కి అంతరాయం కలగ కుండా ఉం టుందని తెలిపారు. గైర్హాజరు శాతాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఐ.ఈ.డి ఎస్.ఈ కిరణ్ కుమార్, డి.వై.పి.ఎం ఆసిఫ్, సివిల్ ఎస్.ఈ రాము నాయక్, సీనియర్ పి.ఓశంకర్ లు పాల్గొన్నారు.

# ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో జులై 1, (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్ రూపకల్పనలో రూపొందించిన మానస పుత్రిక ఆరోగ్య పాఠశాల కార్యక్రమం గత సంవత్సరం జిల్లా కలెక్టర్ నేతృత్వం లో విజయవంతం గా నిర్వహించి విద్యార్థుల్లో పెను మార్పులు తీసుకురావ డం తో పాటు జిల్లాకు మంచి పేరు తీసుకురావడం జరిగింది.ఈ నేపథ్యంలో ఆరోగ్య పా ఠశాల 2025-2026 సంవత్స రం నకు సంబంధించి జిల్లా కేం ద్రం లోని ఎస్ టియు భవన్ లో ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయు లకు సంబంధిత శాఖల అధికా రులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య పాఠ శాల 2025-2026 ఉన్నత మైన భవిష్యత్తు కై ఆరోగ్యక రమైన అలవాట్లు కార్యక్రమం లో భాగంగా ఆరోగ్య పాఠశాల సంబంధించి ఆరు అంశాలలో వ్యక్తిగత పరిశుభ్రత,పోషణ, మానసిక ఆరోగ్యం,సీజనల్ డిసీజెస్, పర్సనాలిటీ డెవల ప్మెంట్ అనే ఆరు అంశాలలో శిక్షణ నిర్వహించి , అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సలోని చా బ్రా, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సీఈవో జితేంద ర్ రెడ్డి, డిఆర్డిఓ, డిఎంహెచ్ఓ, డిఐఈఓ, డైట్ వైస్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, ఆయుష్ విభా గాధికారి పీతల్ రాథోడ్, సెక్టోరి యల్ అధికారులు, మండల విద్యాధికారులు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఆరోగ్య పాఠశాల కార్యక్రమా న్ని ఈ నెల 3 వ తేదీ నుండి డిసెంబర్ 31 వరకు ఆరు నెల ల పాటు ఆరు అంశాలు 24 వారాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతీ ప్రాథమి కోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, కళాశాలల లో ఉదయం ప్రార్థన తరువాత నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. వైద్యాధికారులు ఈ కార్యక్రమంలో తప్పనిసరిగాపా ల్గొనాలని, అలాగే ఆర్ బి ఎస్ కె టీమ్, మెడికల్ క్యాంప్ నిర్వ హించాలని అన్నారు.ఆరోగ్య జాతర కార్యక్రమం నిర్వహించే టప్పుడు ప్రజాప్రతినిధులను ఆచనించాలని అన్నారు. నిర్వ హించిన శిక్షణ కార్యక్రమంలో ఆరోగ్య పాఠశాల కోఆర్డినేటర్ అజయ్ పేదోడ్కర్, సంతోష్, పసుల ప్రతాప్, రాములు, బే తం పొచరెడ్డి,ప్రధానోపాధ్యా యులు ప్రత్యూష, రఘు, రమ ణ, సైన్స్ అధికారి ఆరు అంశా ల పై క్లుప్తంగా అర్థమయ్యేలా వివరించారు.

# భూమి కబ్జా చేయలేదు ఆ భూమి మాదే

## రాజకీయంగా ఎదుగుతున్నామనే అసత్య ఆరోపణలు




**సిరికొండ జులై 1, (ప్రజాజ్యోతి):** సిరికొండ మండల కేంద్రములోని డిఆర్ డిపో దగ్గర ఉన్న బోర్ బావి భూమి కబ్జా చేశారని కొం దరు ఆరోపణలు చేస్తున్నారని అది పూర్తిగా అబద్ధమని సిరి కొండ మాజీ సర్పంచ్ పెంటన్న అన్నారు. మంగళవారం సిరి కొండ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు వ్యక్తు లు తనను రాజకీయంగా ఎదుర్కొలేక కొందరు కబ్జా పేరుతో తనని బద్నాం చేసే పనిలో ఉ న్నారని, ఇలా ఎన్ని చేసినా ఒ క కబ్జా కూడా, ఒక అవినీతి ఆ రో పణలు కూడా నాపై లేదని, తాను ఉన్నంత వరకు ఇలాంటి ఆరోపణలు కూడా ఎదుర్కోన ని పూర్తిగా నిజాయితీగా పది సంవత్సరాలు సర్పంచ్ గా పని చేశానని అన్నారు. ఈ కార్యక్ర మంలో నర్సయ్య, మల్లేష్, ల తీ ఫ్, ప్రకాష్, మల్లారెడ్డి, మల్లే ష్, అజ్గర్, గణేష్, మహేందర్, ఇస్తారి గ్రామస్తులు పెద్దలు తది తరులు పాల్గొన్నారు.

# చార్టర్ అకౌంటెంట్ దినోత్సవం




**బెల్లంపల్లి జూలై 01(ప్రజాజ్యోతి):** లాభనష్టాలు లెక్కలు కట్టి ఆదాయ వ్యయాలను సరిచూసి ఆర్థిక వ్యవస్థను సమర్థవంతంగా నడిపించే వాడే ఛార్టర్డ్ అకౌండెంట్ అని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వి 107 ఏ జిల్లా కార్పొరేట్ వైస్ చైర్మన్ వాసవియన్ గోల్డెన్ స్టార్ కె సి జి ఎఫ్ కే సంతోష్ కుమార్ అన్నారు మంగళవారం జాతీయ చార్టర్డ్ అకౌంటెంట్ దినోత్సవం సందర్భంగా తాండూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా తాండూర్ మండలానికి చెందిన చార్టర్ అకౌంటెంట్ సౌందర్యను క్లబ్ సభ్యులతో కలిసి శాలువా కప్పి గౌరవప్రదంగా కిరీటం పెట్టీ పండ్ల మొక్కలు స్వీట్ అందించి ఘనంగా సన్మానించారు సత్కరించారు ఈ కార్యక్రమంలో తాండూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు వాసవియన్ మైలారం మధుసూదన్ ప్రధాన కార్యదర్శి వాసవియన్ కే సి జి ఎఫ్ కాసనగొట్టు మని కృష్ణ కోశాధికారి వాసవియన్ రాచకొండ మహేష్ మాజీ అధ్యక్షులు వాసవియన్ కాసం భాస్కర్ వాసవియన్ కే సి జి ఎఫ్ వుటూరి నరేష్ వాసవియన్ లేడీ కొంకుముట్టి సాహితి తదితరులు పాల్గొన్నారు.

# 3న ఆదివాసి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

**ఆదిలాబాద్ బ్యూరో జులై 1 (ప్రజా జ్యోతి):** ఈనెల 3 న ఆదివారం రౌండ్ టే బుల్ సమావేశాలు నిర్వహి స్తున్నట్లు, తుడుం దెబ్బరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గ ణే ష్ తెలిపారు.
ఆదివాసులను అడవుల నుండి దూరం చేసే జీఓ 49 ను రద్దుచేసి, టైగర్ జోన్స్ ఓపెన్ కాస్ట్, హరితహారం పేరిట పోడు భూముల్లో మొ క్కలు నాటడాన్ని ఆపివే య టం తదితర అంశాలపై ఆది వాసి సంఘాలతో ఆదివాసి హ క్కుల పోరాట సమితి- తుడుం దెబ్బ ఆధ్వరంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్, అది లాబాద్ జిల్లా అధ్యక్షులు పెం దోర్ దాదిరావ్ తెలిపారు. ఉ ట్నూర్ మండల కేంద్రంలోని ఆదివాసి భవన్ (ఇండియన్ పెట్రోల్ బంక్ పక్కన) ఈ నెల 3న గురువారం సమయం 11: 00 గంటలకు నిర్వహించే ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఉ మ్మడి అదిలాబాద్ జిల్లాలోని అన్ని ఆదివాసీ సంఘాల అధ్య క్షులు, ప్రధాన కార్యదర్శి,సంఘ ప్రధాన బాధ్యులు తప్పకుండా హాజరై భవిష్యత్ కార్యచరణ ప్రణాళిక రూపొందిం చేందుకు మీ సలహాలు, సూచనలు ఇ వ్వవల సిందిగా విజ్ఞప్తి చేశా రు. తుడుం దెబ్బ, ఆదివాసి సంక్షేమ పరిషత్, గోండ్వానా పంచాయతీ రాయి సెంటర్, రాజ్ గోండ్ సేవా సమితి, ఎఈడబ్లుసి-ఆధార్ సొసైటీ. ఏటిఎ, ఏటిఎఫ్ ఆదివాసి సేన. జైయస్, రాజ్ గోండ్ ఉద్యోగుల సంఘం., ఆదివాసి విద్యార్థి సంఘం., ఆదివాసి మహిళా సంఘం , ప్రధాన్ పురోహిత్ సేవ సంఘం, కొలం సేవ సంఘం, తోటి సేవా సంఘం, నాయిక్ పోడ్ సేవ సంఘం, అంద్ సేవ సంఘం, కోయ సేవ సంఘం., మన్నెవార్ సేవ సంఘం, ఆదివాసి నిరుద్యోగుల సంఘం, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం లు ఈరోజు టైం సమావేశంలో పాల్గొంటున్నట్లు వివరించారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గజానంద్ నాయక్



**నార్నూర్ జులై 01(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన చాలుర్కర్ లాలా మృతి చెందిన విషయం తెలుసుకొని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ వ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రాఘాడ సానుభూతిని తెలిపారు. అయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/ (ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అయనతో పారు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవరావ్ లోఖండే, మాజీ జడ్పీటీసీ హేమలత బ్రీజులాల్, డైరెక్టర్ దుర్గే కాంతారావ్, విద్యావేత్త బాలాజీ కాంబ్లె, మోడల్ స్కూల్ మాజీ చైర్మన్ సుభాష్ రాథోడ్, మాజీ ఎంపీటీసీ రుక్మా బాయి, పెసా చైర్మన్ సికిందర్ రాథోడ్, కేశవ్ దుర్గే, కుమారుడు సునీల్, నిర్మలా బాయి, లోనా బాయి, కోలాట్కర్ సురేందర్, విజయ్, ప్రశాంత్, దాదేరావ్, భీంరావ్ ఉన్నారు.

# త్యాగనిరతి, వృత్తి నిబద్ధతకు నిదర్శనం




**బెల్లంపల్లి, జూలై 01(ప్రజాజ్యోతి):** త్యాగనిరతి వృత్తి నిబద్ధతకు వైద్యులు, పోస్ట్ మాన్లు నిదర్శనంగా నిలుస్తున్నారని లయన్స్ క్లబ్ సభ్యులు అన్నారు. మంగళవారం వైద్యుల దినోత్సవం, పోస్ట్ మాన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యులు పోస్ట్ మాన్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆరోగ్య సంరక్షణను అందించడంలో వైద్యులు అంకితభావంతో పనిచేస్తారన్నారు. పోస్ట్ మాన్ ప్రతి ఇంటింటికీ తిరిగి వారి ఉత్తరాలను అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు దేవరకొండ రాజన్న, కార్యదర్శి బాలు ప్రసాద్ మారు, కోశాధికారి కేశెట్టి సంతోష్ కుమార్, జోనల్ చైర్మన్ బొమ్మ బాపురెడ్డి సిరంగి శంకర్, ఠాకూర్ రామ్ సింగ్, మద్దికుంట రామచందర్, ఎల్క రామచందర్ లు పాల్గొన్నారు.

# బంజరు దొడ్డి డబ్బులపై మాజీ సర్పంచ్ ను నిలదీసిన ప్రజలు



**బెల్లంపల్లి, జూలై 01(ప్రజాజ్యోతి):** నెన్నెల మండలం గంగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ రసాభాసగా జరిగింది.పంచాయతీ పర్మిషన్ లేకుండా బంజరు దొడ్డి నిర్వహించిన మాజీ సర్పంచ్ కామెర సుధా శ్రీనివాస్ ను ప్రజలు నిలదీశారు.మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి చంధన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ప్రజలనుంచి బంజరు దొడ్డి నిర్వహకం బట్టబయలైంది.సంవత్సరం కాలం నుంచి గ్రామ పంచాయతీ పర్మిషన్ లేకుండా ఇష్టానుసారంగా బంజరు దొడ్డి నిర్వహించి డబ్బులను స్వాహా చేసిన మాజీ సర్పంచ్ పై ఎంపిఓ కు ఫిర్యాదు చేయనున్నట్లు కార్యదర్శి లక్ష్మి తెలిపారు.బంజరు దొడ్డి నిర్వహిస్తూ అధికారులకు సమాచారం ఇవ్వకుండా బంజరు దొడ్ల లో వేసిన పశువుల డబ్బులను వాడుకున్నట్లు గ్రామ సభలో బయటపడింది.పంచాయతీ నిబంధనలు తుంగలో తొక్కి పర్మిషన్ లేకుండా బంజరు దొడ్డి నిర్వహించడమెంటని గ్రామ సభలో పాల్గొన్న వ్యక్తులు నిలదీశారు.పంచాయతీ కార్యదర్శి కి గాని ప్రత్యేక అధికారికి గాని ఉన్నతాధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బంజరు దొడ్డి ఇష్టానుసారంగా నిర్వహించడం డబ్బులు వసూలు చేయడం చట్ట విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు.సర్పంచ్ గా ఉన్న సమయంలో బోర్ వేల్స్ సామగ్రి సైతం సర్పంచ్ అధీనంలోనే ఉన్నాయని నిలదీశారు..సదరు వ్యక్తి పై చర్యలకు ఎంపిఓ కు ఫిర్యాదు చేస్తున్నట్లు లక్ష్మి తెలిపారు.అనంతరం గ్రామంలో నెలకొన్న పారిశుధ్యసమస్యలు, రోడ్ల సమస్యలపై ప్రజలు గ్రామ సబ దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రోడ్లు,నాళాల పరిశుభ్రత, త్రాగు నీటి సౌకర్యంపై తీర్మానించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు జాడి రాజ్ కుమార్, నాయకులు కస్తూరి పోశం,ఆకుదరి రాము, ఓరేం అంకులు,సౌట పర్వతాలు,హరీష్, పొలాస కృష్ణం రాజు,సల్లూరి నరేష్,మహిళలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**లక్ష్మణ చాంద, జూలై 1 (ప్రజా జ్యోతి) :** నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నిర్మల్ వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటెల శ్రీనివాస్ అన్నారు.మంగళవారం రోజున వడ్యాల్, పీచర, తిరుపల్లి గ్రామాలలో ఇందిరమ్మ గృహాల శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓడ్నాల రాజేశ్వర్ మాట్లాడుతు నిర్మల్ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ అధ్యక్షులు రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నరేష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఓస రాజేశ్వర్, నారా గౌడ్, తునికి నారాయణ, బిట్లింగు రజనీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, ఠాకూర్ కిరణ్, సొన్న భీమేష , సుభాష్, అశోక్, పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, విడిసి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గ్రామాల్లో అకాడి పూజల సందడి



**ఆదిలాబాద్ బ్యూరో జులై 1, (ప్రజా జ్యోతి):** ఆషాడమాసం ప్రారంభం తో ఆదివాసీ గ్రామాల్లో అకాడి పూ జల సందడి మొదలైంది. ఈ అకాడి పూజల ను మంగళవా రం ఘనంగా నిర్వహించారు. బజార్ హత్నూర్ మండలం అనంతపూర్ గ్రామ ఆదివాసీ లు పొలిమేరకు వెళ్లి వనదేవ తలకు పూజలు చేశారు. సంప్ర దాయ వంటలు తయారు చేసి నైవేద్యాలు సమర్పించారు. ప్ర జలతోపాటు పంటలు, పశు ప క్ష్యాదులు బాగుండాలని మొ క్కులు తీర్చుకున్నారు. పంట లు వర్షాలు పుష్కలంగా కురిసి బాగా పండాలని కోరు కున్నట్లు గ్రామాల ఆదివాసీ పెద్దలు తెలి పారు.

# పునరావాస ప్రజలకు మూడు రోజుల్లో పట్టాలు ఇస్తాం: రేవంత్ చంద్ర



**కడెం,జులై 1 (ప్రజా జ్యోతి):** మండలం లోని మైసంపేట్, రాంపూర్ పునరావాస గ్రామాల ను, వారికి కేటాయించిన భూ ములను మంగళవారం ఇంచా ర్జ్ ఎఫ్డిఓ రేవంత్ చంద్ర, సంద ర్శించి పరిశీలించారు. ఈ సం దర్భంగా గ్రామస్తులతో సమావే శమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలను తరలించి 14 నెలలు గడుస్తు న్న నేటికీ భూముల పట్టాలు పంపిణీ చేయలేదని, ప్యాకేజీ 1 పూర్తిగ ఇవ్వకపోవడంతో తాము ఎలా బ్రతకాలని గ్రామ స్తులు ఎఫ్డిఓకు సమస్యలు వి న్నవించుకున్నారు. దీనిపై ఎఫ్డి ఓ స్పందిస్తూ 3 రోజుల్లో పట్టా ల కార్యక్రమం పూర్తి చేస్తామని, ప్యాకేజీ 1 పూర్తిగా అందేలా ఆ న్ ప్రాసెస్ లో ఉందని గ్రామస్తు లకు ఎఫ్డిఓ వివరించారు. ఎవ రు అందోళన చెంద కూడదని, తాము అన్ని సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# శిథిలావస్థ పాఠశాలల భవనాలను కూల్చివేయాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జులై 1 ,( ప్రజాజ్యోతి ):** జిల్లాలో శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాల కూల్చివేతకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శిథిలావస్థ పాఠశాల భవనాల కూల్చివేత, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుదల, తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులతో చర్చించారు. అన్ని మండలాల్లో తహసీల్దారులు కలిసి శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. అత్యంత ప్రమాదకరమైన భవనాలను మాత్రమే కూల్చివేతకు సిఫారసు చేయాలన్నారు. విద్యార్థులంతా భద్రతా వాతావరణంలో విద్యను అభ్యసించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో శిథిలావస్థ భవనాల్లో విద్యార్థులు కూర్చోవద్దని తెలిపారు. ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు పొందిన విద్యార్థుల వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి నుంచి పూర్వ ప్రాథమిక పాఠశాల, పూర్వ ప్రాథమిక పాఠశాల నుంచి ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక పాఠశాల నుంచి ప్రాథమికోన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఉన్నత పాఠశాల వరకు వివిధ స్థాయిల్లో విద్యార్థులు డ్రాప్ అవుట్ అవ్వకుండా చూడాలన్నారు. గురుకులాలు, ఇతర సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో చేరేందుకు విద్యార్థులు ప్రవేశ పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తూ, ఇప్పటికి కూడా తరగతులకు హాజరు కాని విద్యార్థులను గుర్తించి వారితో మాట్లాడి తరగతులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ సీట్లు సాధిస్తే తిరిగి వారికి ఆయా విద్యాసంస్థల్లో చేరేందుకు అవకాశం కల్పిస్తామని భరోసా వారికి కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డిఈఓ పి. రామారావు, ఏసీజీఈ పరమేశ్వర్, విద్యాశాఖ అధికారులు నరసయ్య, లింబాద్రి, ప్రవీణ్, ఎంఈఓ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మాణ్ గావ్ ఎత్తిపోతల పథ కానికి రూ 5.88 కోట్లు

## ఎమ్మెల్యే పవర్ రామారావ్ పటేల్



**ఆదిలాబాద్ బ్యూరో జులై 1, (ప్రజాజ్యోతి):** ముధోల్ అసెంబ్లీ నియోజక వ ర్గంలోని బ్రాహ్మణ్ గావ్ ఎత్తిపో తల పథకం మరమ్మత్తులకు రూ 5.88 కోట్ల నిధులు మం జూరు అయినట్లు ఎమ్మెల్యే ప వార్ రామరావ్ పటేల్ తెలి పారు. అప్పట్లో 2013 వ సంవ త్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 100 ఎకరాలకు సాగు నీరుఅం దించడమే లక్ష్యంగా 80కోట్లతో పనులు పూర్తి చేస్తే, గత పాల కుల నిర్లక్ష్య వైఖరి మూలంగా రైతాంగానికి చుక్క సాగునీరు అందలేదన్నారు. ఎత్తిపోతల పరికరాలు, ట్రాన్స్ పార్మర్లు, ఎ త్తుకెళ్లడంతో మరమ్మత్తులకు నిధులు ఇవ్వాలని పలుమా ర్లు అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందన్నారు. పథకం పను లను పరిశీలించి పూర్తి నివేదిక ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిం దన్నారు. అసెంబ్లీలో నీటి పా రుదల శాఖ మంత్రి ఇచ్చిన మాట ప్రకారం ఐదు కోట్ల 88 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారన్నారు. మర మ్మత్తులు పూర్తయితే రైతుల దశాబ్దాల కల నెర వేరుతుంద న్నారు. ఈ సందర్భంగా ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి, ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు, మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు చెప్పా రు.

# జాతీయ వైద్య దినోత్సవ వేడుకలు




**దండేపల్లి, జులై 1, (ప్రజాజ్యోతి):** జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా మంగళవారం దండేపల్లి లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పని చేస్తున్న డాక్టర్ సతీష్, డాక్టర్ వంశీ కృష్ణలకు సన్మానం చేసి, ఆసుపత్రి లో వైద్య సేవలం దుకుంటున్న వారికి పాలు, పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేసారు.ఈ సంద ర్భంగా క్లబ్ కార్యదర్శి గడ్డం రాంచందర్ మాట్లాడుతూ రోగాలతో ఇబ్బంది పడుతున్న వారిని ఆప్యాయంగా పలకరిస్తూ అంకిత భావం తో పనిచేస్తున్న వైద్య సిబ్బందిని సన్మానించు కోవడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా పర్మినెంట్ ప్రాజెక్ట్ చైర్పర్సన్ మాదంశెట్టి మల్లికార్జున్ మాట్లాడుతూ వైద్యులు దేవుళ్ళ తో సమానం. అమ్మ నాన్నలు జన్మనిస్తే వైద్యులు వారి సిబ్బంది అనారోగ్య సమయం లో చక్కని వైద్యాన్నందించి, ప్రాణాలను కాపాడుతారన్నారు. ఇదే రోజు పోస్టల్ డే కావడం వలన మేదరిపేట, పెద్దపేట పోస్టల్ డిపార్ట్మెంట్ బీపీఎంలు లక్ష్మణ్, అనిల్ లను కూడా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కొండురామన్న, ప్రచార కార్యదర్శి ఎనగందుల సత్యం, స్థానికులు గడ్డం ప్రేమ్, బత్తుల రమేష్, భువనగిరి అరుణ్ పాల్గొన్నారు.

# జాతీయ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా సాయి భోజన్

## బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ




**బెల్లంపల్లి,జూలై 01(ప్రజాజ్యోతి):** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ దాతల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ – రాజేశ్వరి తెలిపారు . ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం–అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్–రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల రాజేశ్వరి సేవకులు పోతురాజుల తిరుపతి, ఇగురపు భాస్కర్, రవళి, దాతలు ,తదితరులు పాల్గొన్నారు.